# BVRIT HYDERABAD

## College of Engineering for Women

### Asian Book of Records – Event on 07.03.2019

ఈనాడు
epaper.eenadu.net

## మానసిక ఆరోగ్యంపై విద్యార్థుల కౌన్సెలింగ్

### 'ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్'లో నమోదు

నిజాంపేట, న్యూస్‌టుడే: మహిళా దినోత్సవం సందర్భంగా బాచుపల్లి బీవీఆర్‌ఐటీ మహిళా కళాశాలలో మానసిక ఆరోగ్యంపై నిర్వహించిన కౌన్సెలింగ్ కార్యక్రమం ఆసియా బుక్ ఆఫ్ రికార్డులో నమోదైంది. మనో జాగృతి సంస్థ, బీవీఆర్‌ఐటీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో గురువారం సాయంత్రం ఈ కార్యక్రమం నిర్వహించారు. 'మిత్ర' బృందం పేరుతో శిక్షణ పొందిన 500 మంది విద్యార్థినులు తోటి విద్యార్థినులైన మరో 500 మందికి గంట పాటు కౌన్సెలింగ్ ఇచ్చారు. మానసిక ఆరోగ్య నిపుణురాలు డాక్టర్ గీతా చల్లా పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ న్యాయ నిర్ణేత డాక్టర్ వసుధా రాణి హాజరయ్యారు. రికార్డుకు సంబంధించిన ధ్రువపత్రాన్ని కళాశాల ప్రిన్సిపల్ కె.వి.ఎస్.సునీతకు అందజేశారు. విష్ణు ఎడ్యుకేషనల్ గ్రూపు సంస్థల ఛైర్మన్ సతీమణి అనూరాధ తదితరులు పాల్గొన్నారు.



ప్రిన్సిపల్ సునీతకు ధ్రువపత్రం అందిస్తున్న వసుధారాణి తదితరులు

Date : 08/03/2019 EditionName : TELANGANA( HYDERABAD ) PageNo : Page 15

# మానసిక ఆరోగ్యంపై అవగాహన సదస్సు

**నిజాంపేట, మార్చి 7 ప్రభాతవార్త :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి లోని బివిఆర్ఐటి మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ఆసియా ఖండంలోనే పెద్దదైన మానసిక ఆరోగ్యంపై గురువారం తోటి మహిళలకు కౌన్సిలింగ్, అవగాహన సదస్సును నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈకార్యక్రమంలో 500మంది సుశిక్షితులైన కౌన్సిలర్లు మరో 500మంది విద్యార్థినిలకు ముఖాముఖి గంటపాటు కౌన్సిలింగ్ నిర్వహించారు. మనోజాగృతి సంస్థ అధ్యక్షురాలు, మానసిక ఆరోగ్య నిపుణురాలు డాక్టర్ గీతా చల్లా పర్యవేక్షణలో 500మంది విద్యార్థినిలు మానసిక ఆరోగ్యము, కౌన్సిలింగ్‌పై శిక్షణ పొందారు. వీరిని మిత్ర అని అంటారు. వీరు తమ తోటి విద్యార్థినిలకు కౌన్సిలింగ్ నిర్వహిస్తారు. యుక్త వయస్సులోని పిల్లలు సున్నిత మనస్కులై చిన్న చిన్న పొరపాట్లకు తమ జీవితాలను అంతం చేసుకొనే ఈకాలంలో వారికి మానసిక పరిపక్వత, మనోధైర్యం వంటి వాటిపై శిక్షణ ఇచ్చి తమ సహచర విద్యార్థినిలకు సహాయం చేయటం జరిగింది. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కెవిఎస్ సునీత మాట్లాడుతూ గత 6సంవత్సరాలుగా తమ విద్యార్థినిలకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన శ్రీవిష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ విష్ణురాజు సతీమణి శ్రీమతి అనురాధ మాట్లాడుతూ మహిళలు మానసికంగా బలంగా ఉండాలని తద్వారా కుటుంబం, సమాజం స్థిరంగా ఉండునని తెలిపారు.




**మానసిక ఆరోగ్యంపై ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రసంగిస్తున్న మనోజాగృతి సంస్థ అధ్యక్షురాలు, మానసిక ఆరోగ్య నిపుణురాలు డాక్టర్ గీతా చల్లా**

ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ న్యాయనిర్ణేత డాక్టర్ వసుధారాణి మాట్లాడుతూ వినూత్నంగా 1000మంది మహిళలు సాటి వారి మానసిక ఆరోగ్యంపై కార్యక్రమం నిర్వహించడం ఆసియా ఖండంలోనే ప్రప్రథమమని తెలిపారు. ఈకార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.


హైదరాబాద్ వార్త
Fri, 08 March 2019
https://epaper.vaartha.com/c/37388641






**దుండిగల్ నమస్తేతెలంగాణ:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, బాచుపల్లి మండల పరిధిలోని బీవీఆర్ఐటీ మహిళ ఇంజినీరింగ్ కళాశాలలో మనోజాగృతి మానసిక ఆరోగ్యసంస్థ, మిత్ర సభ్యుల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన కౌన్సెలింగ్‌కు విశేషస్పందన లభించింది. మహిళలు, విద్యార్థినీల మానసిక ఆరోగ్యంపై 500మంది సుశిక్షితులైన కౌన్సెలర్లతో పాటు మరో 500మంది విద్యార్థినీలకు శిక్షణను ఇప్పించి ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకుంది.


నమస్తే తెలంగాణ హైదరాబాద్
Fri, 08 March 2019
https://epaper.ntnews.com/c/37387753

# మహిళలకు మానసిక ఆరోగ్యంపై కౌన్సెలింగ్

● ఏకకాలంలో వెయ్యిమందికి శిక్షణ ● ఆసియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో నమోదు

**మనతెలంగాణ**/బాచుపల్లి : నగరంలోని బివిఆర్ఐటి కళాశాల ఆవరణలో మహిళల మానసిక ఆరోగ్యం ప్రాథమిక చికిత్సలకై సుశిక్షితులైన మహిళలు అందించిన ప్రత్యేక కౌన్సెలింగ్ కార్యక్రమం ఆసియా బుక్ ఆఫ్ రికార్డుల్లో నమోదు చేశారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బాచుపల్లిలోని బివిఆర్ఐటి మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో మనోజాగృతి సంస్థ స్థాపకురాలు గీత చల్లా ఆధ్వర్యంలో విద్యార్థినిలకు కౌన్సెలింగ్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. 500 మంది మానసిక ఆరోగ్యంపై శిక్షణ పొందిన వారు మరో 500 మంది విద్యార్థినిలకు ఏకకాలంలో శిక్షణను ఇచ్చారు. కొత్తగ శిక్షణ పొందిన 500 మంది విద్యార్థినిలు తమ తోటి విద్యార్థిల మనోధైర్యాన్ని, మానసిక స్థితిని పెంపొందించేందుకు అవసరమైనపుడు కౌన్సెలింగ్‌ను నిర్వహిస్తారు. నూతనంగా శిక్షణ పొందిన విద్యార్థినిలను మిత్రలుగా పిలుస్తారని నిర్వాహకురాలు డాక్టర్ గీత చల్లా తెలిపారు. ఏకకాలంలో మహిళల మానసిక స్థితిపై 1000 మంది కౌన్సిలింగ్‌లో పాల్గొనడం ఆసియాలో ప్రప్రథమమని ఆసియా బుక్ ఆఫ్ రికార్డు తరుపున న్యాయనిర్ణేత హాజరైన డాక్టర్ వసుధారాణి తెలిపారు. ఇక్కడ



నిర్వహించిన కౌన్సెలింగ్ కార్యక్రమాన్ని ఆసియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధిచిన రికార్డ్స్ సర్టిఫికెట్, బంగారు మోడల్‌ను శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సోసైటీ నిర్వాహకులు అనురాధ విష్ణురాజు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కెవిఎన్ సునీతలకు అందజేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కెవిఎన్ సునీత మాట్లాడుతూ తమ కళాశాలలో ఆరు సంవత్సరాల నుంచి విద్యార్థినిలకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. మానసిక ఆరోగ్యంపై శిక్షణ పొందిన విద్యార్థులు, మిత్రలు సోసైటీలో మానసిక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న మహిళలకు ఆరోగ్యంగా ప్రాథమిక చికిత్సను అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మనోజాగృతి సంస్థ స్థాపకురాలు, మానసిక ఆరోగ్య శిక్షకురాలు డాక్టర్ గీత చల్లా మాట్లాడుతూ ఏకకాలంలో పెద్ద సంఖ్యలో మహిళలకు మానసిక ఆరోగ్యంపై కౌన్సిలింగ్ నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. దీనిని ఆసియా బుక్ ఆఫ్ రికార్డులో పొందుపరచేందుకు సహకరించిన విద్యార్థులకు, కౌన్సిలర్‌లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

మన తెలంగాణ
Fri, 08 March 2019
epaper.manatelangana.news/c/37384343



ఐటీ మహిళా కళాశాలలో జరిగిన కార్యక్రమం పై
ఆసియా బుక్ రికార్డ్స్ సర్టిఫికెట్‌ను అందుకుంటున్న అనురాధ, సునీత

# మానసిక ఆరోగ్యంపై అవగాహన

జీడిమెట్ల, మార్చి 7: వెయ్యి మంది మహిళలు సాటివారి మానసిక ఆరోగ్యం పై కార్యక్రమం నిర్వహించడం ఆసియా ఖండంలోనే ప్రప్రథమమని ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ న్యాయ నిర్ణేత డాక్టర్ వసుధా రాణి అన్నారు. బాచుపల్లి గ్రామం, రాజీవ్‌గాంధీ నగర్‌లోని బీవీఆర్ ఐటీ మహిళా ఇంజనీరింగ్ కళాశాల మరియు మనోజాగృతి కలిసి నిర్వహించిన మానసిక ఆరోగ్యంపై తోటి మహిళలకు కౌన్సిలింగ్ చేసే కార్యక్రమంలో వెయ్యిమంది నిపుణులు పాల్గొని కౌన్సిలింగ్ ఇవ్వడం పై ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చేరుస్తున్నామని వసుధారాణి ప్రకటించారు. ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ సర్టిఫికెట్‌లను, బంగారు మెడల్‌ను అనురాధ విష్ణురాజు, ప్రిన్సిపల్ కేవీఎన్ సునీతలకు వసుధారాణి అందజేశారు. ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించడం పై వారు హర్షం వ్యక్తం చేశారు. ప్రముఖ మానసిక నిపుణురాలు డాక్టర్ గీత చల్లా పాల్గొన్నారు.

# మానసిక ఒత్తిడిని జయిద్దాం






- బాచుపల్లి బీవీఆర్ఐటీ లో వెయ్యి మంది విమెన్ స్టూడెంట్స్ కి కౌన్సెలింగ్
- ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు

**కుత్బుల్లాపూర్,వెలుగు:** బాచుపల్లి బీవీఆర్ఐటీ విమెన్స్ ఇంజినీరింగ్ కాలేజీలో గురవారం ఒకేసారి వెయ్యికి పైగా మహిళా స్టూడెంట్స్ కి మానసిక ఆరోగ్యంపై కౌన్సెలింగ్ నిర్వహించిఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకుంది. ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే ను పురస్కరించుకుని బీవీఆర్ఐటీ విమెన్స్ ఇంజినీరింగ్ కాలేజీ ఆధ్వర్యంలో మనో జాగృతి సంస్థ అధ్యక్షురాలు, సైకాలజిస్ట్ డాక్టర్ గీతా చల్లా పర్యవేక్షణలో తొలుత 500 మంది స్టూడెంట్స్ కి ముందే కౌన్సెలింగ్ మీద ట్రైనింగ్ ఇచ్చారు. ఆ తర్వాత వారితో మరో 500 మంది స్టూడెంట్స్ కి గంట పాటు కౌన్సెలింగ్ నిర్వహించారు. అమ్మాయిలు, మహిళలు చిన్న చిన్న పొరపాట్లకు తమ జీవితాలను అంతం చేసుకోవద్దన్నారు. అమ్మాయిలు మానసికంగా ధృడంగా ఉండాలనే అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి సమస్యకు పరిష్కారం మార్గం దొరుకుతుందని వారిలో సెల్ఫ్ కాన్ఫిడెన్స్ ను నింపారు. సైకాలజిస్ట్ చల్లా గీతా మాట్లాడుతూ..స్టూడెంట్స్ కు మానసిక స్థైర్యం కలిగించాలన్న ఉద్దేశ్యంతో.... అమ్మాయిలకు కౌన్సెలింగ్ ఇచ్చామన్నారు. ప్రస్తుతం అమ్మాయిలకు మెంటల్ హెల్త్ చాలా అవసరమన్నారు. కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కేవీఎస్ సునీత మాట్లాడుతూ.. మహిళలు, అమ్మాయిలు మానసికంగా ధృడంగా ఉండాలని..తమ తమ రంగాల్లో ధైర్యంగా నిర్ణయాలు తీసుకుంటే వారు అందులో సక్సెస్ అవుతారన్నారు. ఆసియా బుక్ ఆఫ్‌రికార్డ్స్ జడ్జి వసుధరాణి మాట్లాడుతూ..వెయ్యి మంది మహిళలకు ఇలా ఒకేసారి కౌన్సెలింగ్ నిర్వహించడం ఇదే మొదటిసారని..ఇలాంటి అవేర్‌నెస్ ప్రోగ్రామ్స్ ద్వా మానసిక రుగ్మతలు దూరమవుతాయన్నారు. అనంతరం ఈ ప్రోగ్రామ్ కి ఆసియా బుక్ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కిస్తున్నట్టు ప్రకటించి సర్టిఫికెట్, మెడల్ ను అందించారు. సైకాలజిస్ట్ లు నిరంజన్ రెడ్డి, పూర్ణిమా నాగరాజన్, మనోజాగృతి మెంబర్స్, కాలేజీ ఫ్యాకల్టీ, సిబ్బంది, మహిళా విద్యార్థినిలు పాల్గొన్నారు.

వెలుగు Fri, 08 March 2019
epaper.v6velugu.com/c/37389438

# మహిళలు ధైర్యంతో ఉండాలి

**నవతెలంగాణ - దుండిగల్**

ప్రస్తుత సమాజంలో మహిళలు తమ, తమ రంగాలలో మానసికంగా ధైర్యం కలిగి ఉండాలని, తద్వారా కుటుంబం, సమాజం స్థిరంగా ఉంటుందని శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ ఎస్‌వీఈఎస్ చైర్మన్ బి.విష్ణురాజు సతీమణి అనురాధ తెలిపారు. బాచుపల్లి మండలం పరిధిలోని వీవీఐఆర్‌టీ హైదరాబాద్ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ఆసియా ఖండంలోనే పెద్దదైన మానసిక ఆరోగ్యంపై మహిళలకు కౌన్సెలింగ్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనురాధ విష్ణు హాజరయ్యారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో మనో జాగృతి సంస్థ అధ్యక్షురాలు, మానసిక ఆరోగ్య నిపుణురాలు డాక్టర్ గీతా చల్లా పర్యవేక్షణలో 500 మంది విద్యార్థినులు మానసిక ఆరోగ్యం కౌన్సెలింగ్‌పై శిక్షణ పొందారు. డాక్టర్ గీతా చల్లా, అనురాధలు మాట్లాడుతూ.. యువత పెడదోవ పట్టకుండా ఇటువంటి కార్యక్రమాలు వారికి మానసిక స్థైర్యం కలిగిస్తాయని చెప్పారు. మానసిక రుగ్మతలు నివారించుటకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. అనంతరం ఆసియా బుక్ రికార్డ్సు న్యాయ నిర్ణేత డాక్టర్ వసుధారాణి మాట్లాడుతూ

వినూత్నంగా 1000 మంది మహిళలు సాటి వారి మానసిక ఆరోగ్యంపై కార్యక్రమం నిర్వహించడం ఆసియా ఖండంలోనే ప్రప్రథమమని చెప్పారు. వీవీఆర్ఐటీ మహిళా ఇంజినీరింగ్ కళాశాల, మనో జాగృతి సంయుక్తంగా కలసి నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్సులో చేరుస్తున్నామని ప్రకటించారు. దీనిపై అభినందిస్తూ ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్సు, సర్టిఫికెట్స్, బంగారు మెడల్‌ను అనురాధ విష్ణు రాజు, కళాశాల ప్రిన్సిపాల్ కెవిఎస్ సునీతలకు అందజేశారు.

# సరైన నిర్ణయాలతో ముందడుగు వేయాలి






కుత్బుల్లాపూర్, మేజర్‌న్యూస్: మహిళలు సరైన నిర్ణయాలతో ముందడుగు వేస్తే అపజయమన్నది ఉండదని బివిఆర్ఐటీ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ కెవిఎన్ సునీత పేర్కొన్నారు. స్థానిక బాచుపల్లి లోని బివిఆర్ఐటీ మహిలా ఇంజనీరింగ్ కళాశాలలోని ఆసియా ఖండంలోనే పెద్దదైన మానసిక ఆరోగ్యంపై తోటి మహిళలకు కౌన్సిలింగ్ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో 500 మంది సుశిక్షుతులైన కౌన్సిలర్లతోపాటు మరో 500 మంది విద్యార్థినులకు గంట పాటు ముఖాముఖి నిర్వహించారు. మనోజాగృతి సంస్థ అధ్యక్షురాలు, మానసిక ఆరోగ్య నిపుణురాలు డాక్టర్ గీత చల్లా పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. వీరు తమ సాటి విద్యార్థినులకు కౌన్సిలింగ్ జరిగింది. యుక్త వయస్సులోని పిల్లలు సున్నిత మనస్కులై చిన్నచిన్న పొరపాట్లకు తమ్ము జీవిత్గాలను అంతం చేసుకునే ఈ కాలంలో వారికి మానసిక పరిపక్వత, మనోధ్యైర్య వంటి వాటిపై శిక్షణ ఇచ్చి తమ సహచర విద్యార్థినులకు సహాయం చేయడం ద్వారా ఈ కార్యక్రమం ముగిసింది. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రిన్సిపాల్ సునీత మాట్లాడుతూ గత6 సంవత్సరాలుగా తమ విద్యార్థినులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.



శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మెన్ కెవి విష్ణురాజు సత్గీమణి మాట్లాడుతూ మహిళలు తమతమ రంగాలలో మానసికంగా ధైర్యం కలిగి ఉండాలని తెలిపారు. యుక్త వయస్సులోనే విద్యార్థులు మానసిక ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండటం అభినందనీయమన్నారు. యాధృచ్ఛికంగా ఈ కార్యక్రమం అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు జరుగడం విశేషంగా పేర్కొన్నారు. ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ న్యాయ నిర్ణేష్త డాక్టర్ వదుధా రాణి మాట్లాడుతూ వినూత్నంగా 1000 మంది మహిళలు సాతివారి మానసిక ఆరోగ్యంపై కార్యక్రమం నిర్వహించదం ఆసియా ఖండంలోనే ప్రప్రథమమని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థినులు, అధ్యాపకులు, మానసిక నిపుణులు పాల్గొన్నారు.



సూర్య Fri, 08 March 2019
epaper.suryaa.com/c/37383004